ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 01-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 325 కోట్ల రూపాయలు విడుదల చేసింది.
2. రాష్ట్రంలోని పోలీసుల్లో నైపుణ్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి చెప్పారు.
3. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని డోర్నకల్ వద్ద 320 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.
4. ఈరోజు హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజ్ గిరి , రంగారెడ్డి సహా 18 జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**ఎన్నికల నిధులు**

రాష్ట్రంలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం 325 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు 150 కోట్ల రూపాయలను , గ్రామ పంచాయతీల్లో వార్డులు, సర్పంచుల స్థానాల ఎన్నికలకు 175 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ మొత్తాన్ని ఎన్నికల సామగ్రి కొనుగోలు, వాహనాల అద్దె , ప్రయాణ భత్యం, కార్యాలయాల నిర్వహణ , శిక్షణ, తదితర ఖర్చులకు వెచ్చించాలని సూచించింది.

డెస్క్

**స్థానిక సందడి**

స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో గ్రామాల్లో హడావుడి మొదలైంది. జిల్లాల వారీగా కలెక్టర్లు అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు.. అధికారులతో సమీక్షిస్తూ.. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశిస్తున్నారు. ఈనెల 9న తొలిదశ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో మొదలయ్యే ఈ ఎన్నికల పర్వం వచ్చేనెల 11న ఫలితాల వెల్లడితో ముగుస్తుంది.

**డెస్క్**

**హన్మకొండ రివ్యూ**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి వచ్చేనెల 11వ తేదీ వరకు అమల్లో ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిన్న రాత్రి  నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 1980 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**పీటీసీ హన్మకొండ**

**డీజీపీ చార్జ్**

రాష్ట్రం  లోని పోలీసు సిబ్బందిలో నైపుణ్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి చెప్పారు. లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో ఆయన ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామ ని చెప్పారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులను కోరారు.

డెస్క్

**డోర్నకల్ రైల్వే ప్రాజెక్ట్**

విజయవాడ - కాజీపేట మధ్య భద్రాచలం లైను క్రాసింగ్ ప్రాంతంలో అంతరాయం లేకుండా రైళ్లు రాకపోకలు సాగించేలా డోర్నకల్ జంక్షన్ వద్ద రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనకు రైల్వే మంత్రిత్వ శాఖ నిన్న ఆమోదం తెలిపింది. 10.5 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుకు 320 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేసింది. కాగా, దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో ఈ విషయం వెల్లడించింది. రాష్ట్ర పరిధిలోని ఈ ప్రాజెక్ట్ రైలు కార్యకలాపాలను మరింత మెరుగుపరిచే అవకాశం ఉందని ఆకాంక్షించింది.

**పీఎస్**

**ఆసిఫాబాద్ రైలు**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో మరో ఎక్స్ ప్రెస్ రైలు ఈ రోజునుండి ఆగనుంది. బీహార్ లోని ముజఫర్ పూర్ నుండి చర్లపల్లి వరకు నడిచే అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ఈరోజు నుండి కాగజ్ నగర్ లో ఆపడానికి నిర్ణయించగా స్థానిక శాసనసభ్యులు హరీష్ బాబు రైలుకు జెండా ఊపిడంతో పాటు, లోకో పైలట్లను ఘనంగా సన్మానించారు.

**పీటీసీ ఆసిఫాబాద్**

**SEVA PARV-17:**

బలోపేతం అయిన భాగస్వామ్యాలు:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సిరీస్ లో భాగంగా , ప్రపంచ భాగస్వామ్యాలను బలోపేతం చేసి , ప్రపంచ వేదికపై దేశాన్ని బలమైన స్వరంగా మార్చటం గురించి ప్రత్యేక కథనాన్ని మీకు అందిస్తున్నాం.

**(Voice package)**

ప్రపంచ వ్యవహారాల్లో భారత పాత్ర గత 11 ఏళ్లలో మునుపెన్నడూ చూడని శిఖరాలకు చేరింది. వ్యూహాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన పలు చర్యలు ప్రపంచ అజెండా రూపకల్పనలో దేశాన్ని ప్రభావపూరిత శక్తిగా నిలబెట్టింది. వర్ధమాన దేశాలతో సంబంధాలు ఆదేశాల బలమైన స్వరంగా బహుళ ధ్రువ ప్రపంచం పట్ల దేశ నిబద్ధతను చాటుతోంది. భారత అధ్యక్షతన జరిగిన

G20 సదస్సులో ఆఫ్రికన్ యూనియన్‌ను చేర్చడం , COVID-19 మహమ్మారి సమయంలో మన వ్యాక్సిన్ మైత్రి కూడా దీన్నే ప్రతిఫలించింది.ఈ అంశంపై ప్రధాని మోదీ ఏమన్నారంటే....

**(Sound byte - PM MODI- GLOBAL SOUTH)**

మన బహుళ పాక్షిక సంబంధాల మూల ప్రయోజనం జాతీయ ప్రయోజనాలు , వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి. అనేక విశ్వవేదికలపై భారత్ క్రియాశీలత.... అంటే బ్రిక్స్ తో బహుళ ధృవ ప్రపంచ సమీకరణను బలపరచటం , QUADతో భద్రత , సాంకేతిక సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడం, SCOతో ఉగ్రవాద నిరోధకయత్నాలను ప్రోత్సహించటం ఈ సమతుల్యతనే చూపుతుంది. ప్రధానమంత్రి విదేశీ యాత్రలు దేశాన్ని ప్రపంచ వేదికపై ముందుకు నడిపించాయి. భాగస్వామ్యాలను పెంచాయి. ప్రస్తుత బహుళ ధృవ ప్రపంచంలో , ముఖ్యంగా మారుతున్న ప్రపంచీకరణ , బల సమీకరణల నేపథ్యంలో ప్రధా నమంత్రి మోదీ నాయకత్వం దేశం ఒక అంతర్జాతీయ భాగస్వామిగానే కాకుండా బహుళ పక్ష సహకార సంబంధాల వేదికగా ఆవిర్భవించింది.

**MSL**

**<u>బ్రేక్</u>**

**ధాన్యం సేకరణ ఉత్తమ్**

ఈ ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కోసం ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఇది రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు అత్యధికమని , దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా డెలివరీ నిబంధనలను సడలించాలని , అదనపు నిల్వ , రవాణా సౌకర్యాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

డెస్క్

**టిమ్స్**

హైదరాబాద్ లోని సనత్‌నగర్ , కొత్తపేట్, అల్వాల్ లో నిర్మిస్తోన్న టిమ్స్ లలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించేలా చూడాలని వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర

రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. నిమ్స్ తరహాలో టిమ్స్ ఆసుపత్రులకు కూడా స్వయం ప్రతిపత్తి కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంద ని చెప్పారు. త్వరలో సనత్ నగర్, టిమ్స్ ప్రారంభించనున్న నేపధ్యంలో అధికారులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు.

**పీఎస్**

**ఆసిఫాబాద్ రిజర్వేషన్లు**

ఆసిఫాబాద్ జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో రిజర్వేషన్లు ఖరారు చేశారు. అయితే , చాలా ప్రాంతాల్లో అభ్యర్థులు లేనిచోట రిజర్వేషన్లు కేటాయించారు. చిలాటిగూడ సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వు కాగా అక్కడ ఒక ఎస్సీ కుటుంబం లేదు. రహపెల్లి సర్పంచ్ స్థానం ఎస్టికి కేటాయించగా అక్కడ కూడా ఎస్టీలు లేరు. అలాగే, సుస్మీర్ సర్పంచ్ స్థానం బీసీ మహిళకు కేటాయించగా అక్కడ ఉన్న వారంతా ఎస్టీలే. కాగా, తుమ్మలగూడ సర్పంచ్ బీసీ జనరల్ కు కేటాయించగా అక్కడ ఉన్న వారంతా ఎస్సీలే కావడం విశేషం.

**పీటీసీ ఆసిఫాబాద్**

**<u>నిర్మల్ స్వచ్ఛత</u>**

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం కింద నిర్మల్ జిల్లా వ్యాప్తంగా చెరువులు , కుంటలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు పాలనాధికారి ఫైజాన్ అహ్మద్ చెప్పారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో చెత్త చెదారాన్ని తీసివేసి పరిశుభ్రత పాటించాలని , చెత్తను పారిశుధ్య కార్మికులకు అందించాల ని ఆకాశవాణి కి చెబుతూ...

**<u>బైట్ – ఫైజాన్ అహ్మద్</u>**

**పీటీసీ నిర్మల్**

**రాజన్న సిరిసిల్ల - <u>బైట్</u>**

వయో వృద్ధుల సంరక్షణకు సంబంధించి పోషణ సంరక్షణ చట్టం అమలు చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా వయోవృద్ధుల సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం చెప్పారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ … లక్ష్మీ రాజం, సిరిసిల్ల**

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

**వాతావరణం**

వచ్చే మూడు నెలల్లో దక్షిణాది రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం      నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియజేసింది. ఈ నెలలో దేశంలోని చాలా ప్రాంతాల్లో నెలవారీ వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే,  చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే తక్కువగా నమోదు కావొచ్చని పేర్కొంది. ఇక  ,  ఈరోజు హైదరాబాద్ ,  మేడ్చల్ మల్కాజ్ గిరి  ,  రంగారెడ్డి సహా పద్దెనిమిది జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని పేర్కొన్న ప్రాంతీయ వాతావరణ కేంద్రం అప్రమత్తం చేసింది.

**పీఎస్**

**భద్రాద్రి గోదావరి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను      జారీ చేశారు . ప్రస్తుతం 47 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహిస్తుండగా.. సుమారు 11 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది.

**పీటీసీ భద్రాద్రి**